క్లుప్తంగా

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



పల్లకీసేవలో భక్తులు

తలకొండపల్లి: మండల పరిధిలోని రాంపూర్ శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం స్వామివారికి అభిషేకం, చక్రతీర్థం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం నుంచి గోపురం వరకు పల్లకీసేవ కొనసాగింది. సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాసచారి, ఈఓ స్నేహలత, క్లర్క్ ఆంజనేయులు, మహేష్, శివ, నర్సింహ, యాదయ్య, అర్చకులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ



ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మహేశ్వరం: మండల కేంద్రంలోని మావురాల ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, పూజా కార్యక్రమాలు గురువారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ఆలయంలో మండప పూజలు, ధాన్య నివాసం, శాంతి హోమం, బలిహరణం, పుష్పదివాసం, అభిషేకం, కుంకుమార్చన చేశారు. ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ ప్రియాంక, శివగంగ రాజరాజేశ్వర ఆలయ డైరెక్టర్ చంద్రయ్య ముదిరాజ్, బీఆర్ఎస్ యువ నాయకులు రాజేశ్, కార్తీక్ పలువురు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

చిలుకూరు బాలాజీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రావు



మొయినాబాద్‌రూరల్: రక్తదానం చేస్తున్న విద్యార్థులు

మొయినాబాద్‌రూరల్: రక్తదానంతో ప్రాణదాతలు కావాలని చిలుకూరు బాలాజీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రావు బారు అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ సమీపంలోని చిలుకూరు బాలాజీ ఫార్మసీ కళాశాలలో మేనేజ్‌మెంట్ రమేష్‌బాబు పుల్లా, మధుసూదన్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డిల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రావు బారు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి మంచిదన్నారు. చిలుకూరు బాలాజీ కళాశాలలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ భాస్కర్, రామారావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సిరోజా, నీలోఫర్ ఆసుపత్రి వైద్యులు బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేందర్‌నాయక్, రక్తదాన కోఆర్డినేటర్ డి.రమాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ చేపట్టండి

సంఘం మండల కార్యదర్శి పెంటయ్య

తలకొండపల్లి: రెండో విడత గొర్రెలను తక్షణమే పంపిణీ చేయాలని గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం మండల కార్యదర్శి పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో గొర్రెల, మేకల పెంపకందార్లు కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో పెంటయ్య పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం మొదటి విడతలో మాత్రమే గొర్రెలను పంపిణీ చేసిందని, రెండో విడత గొర్రెలను ఇప్పటివరకు పంపిణీ చేయలేదన్నారు. దీంతో పనిలేక పెంపకందార్ల జీవితాలు అగమ్యగోచరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వమైనా పెంపకందార్ల జీవితాల బాగు కోసం అవసరమైన నిధులు మంజూర్ చేసి ప్రాధాన్యత ప్రకారం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకోవాలన్నారు. సంఘం మండల అధ్యక్షుడు మల్లయ్య, శ్రీశైలం, రవీందర్, యాదయ్య, రామచంద్రయ్య, తిరుపతి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి, నాయకులు



హయత్‌నగర్: దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ప్రజల వద్దకే పాలన

రాష్ట్రంలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం 'ప్రజాపాలన' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల పరిధిలో ప్రజాపాలన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ప్రతి వార్డు, పంచాయతీల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలనుంచి దరఖాస్తులను స్వీకరించారు. మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలకు సంబంధించి ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో దరఖాస్తులను సమర్పించారు.

– సాక్షి, నెట్‌వర్క్



ఆమనగల్లు: దరఖాస్తులు స్వీకరిస్తున్న రాంపాల్‌నాయక్



తుర్కయంజాల్: దరఖాస్తులను స్వీకరిస్తున్న నాయకులు



ఇబ్రహీంపట్నం రూరల్: దరఖాస్తు ఫారాలు అందజేస్తున్న కమిషనర్



మాడ్గుల: దరఖాస్తు సీకరిస్తున్న సర్పంచ్ అనురాధ



ఇబ్రహీంపట్నం రూరల్: దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీపీ కృపేష్

ముమ్మరంగా దరఖాస్తుల స్వీకరణ

తలకొండపల్లి: మండలంలోని 32 గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం అధికారులు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో ఆరు గ్యారెంటీలపై ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. తలకొండపల్లి, వెల్జాల్, గట్టుఇప్పలపల్లి, జంగారెడ్డిపల్లి, ఖానాపూర్, చంద్రధన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామాల్లో ఆరు గ్యారంటీల పత్రికను తహసీల్దార్, రంగారావు, ఎంపీడీఓ శ్రీకాంత్, సర్పంచ్‌లు, నాయకులు కలిసి ఆవిష్కరించారు. మండల వ్యాప్తంగా మొదటిరోజు 691 దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీఓ శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లలితా జ్యోతయ్య, సంగీత శ్రీనివాస్‌యాదవ్, కుమార్, వెంకట్రాంరెడ్డి, జయమ్మ వెంకటయ్య, నాయకులు యాదగిరి, జ్యోతయ్య, రేణురెడ్డి, రాఘవెందర్, అధికారులు, ప్రజాపాలన సిబ్బంది పాల్గొన్నారు.

2,074 ధరఖాస్తులు..

యాచారం: యాచారం మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల్లో ఆరు గ్యారంటీ పథకాల కోసం మొదటి రోజు గురువారం 2,074 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు. జనవరి 6వ తేదీ వరకు ప్రజలు ఆరు గ్యారంటీ పథకాల కోసం అర్జీలు పెట్టుకోవచ్చని ఆమె తెలిపారు. అర్జీలు సమర్పించినవారు రశీదులు పొందాలని సూచించారు.

ఆర్థికసాయం అందజేత

కడ్తాల్: కడ్తాల్ మండలం కానుగుబావితండాకు చెందిన ధోళి అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు శారద పరామర్శించి ట్రస్ట్ తరఫున రూ.5వేల ఆర్థికసాయం అందించారు. ఉపసర్పంచ్ శారద, నాయకులు బీక్యానాయక్, టిక్‌లాల్, రాజు, పాండు, లక్ష్మణ్, బాలు, శ్రీను, నర్సింగ్ తదితరులు ఉన్నారు.

వధువుకు పెళ్లికానుక అందజేత

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం శెట్టిపల్లిలోని ఆడపడుచులకు పెళ్లికానుకగా రూ.10116 అందిస్తూ గ్రామ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి, సత్యం దంపతులు ఆదర్శంగా నిలుస్తున్నారు. గత సర్పంచ్ ఎన్నికల ముందు.. గ్రామంలో వివాహం చేసుకోబోయే ఆడపడుచులకు పెళ్లికానుకను అందిస్తానని వారు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈమేరకు సర్పంచ్‌గా ఎన్నికైనప్పటి నుంచి వారు నూతన వధువుకు పెళ్లికానుక అందిస్తున్నారు. ఈ క్రమంలో శెట్టిపల్లికి చెందిన కొమ్ము కృష్ణమ్మ, రాములయ్య దంపతుల కుమార్తె అశ్వని వివాహ సందర్భంగా గురువారం అశ్వినికి ఎగిరిశెట్టి సత్యం రూ.10116 అందించారు. ఇప్పటివరకు 71 మంది వధువులకు పెళ్లికానుక అందించడం జరిగిందని ఆయన తెలిపారు. స్థానిక నాయకులు వెంకటయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



వధువుకు పెళ్లికానుక అందిస్తున్న సత్యం

పోటీ పరీక్షలతో ప్రతిభకు గుర్తింపు



బహుమతులు అందుకున్న విద్యార్థులతో అతిథులు, ఉపాధ్యాయులు

ఆమనగల్లు ఎస్ఐ బల్‌రాం

ఆమనగల్లు: పోటీ పరీక్షల ద్వారా విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని ఆమనగల్లు ఎస్ఐ బల్‌రాం అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని బాలుర ప్రభుత్వ పాఠశాలలో గురువారం జ్ఞాన వాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఎస్ఐ బల్‌రాం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల జ్ఞానవాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన చూచిరాత పరీక్షా పోటీల్లో విజేతలకు ఎస్ఐ బల్‌రాం, ఫౌండేషన్ అధ్యక్షుడు డా.శ్రీనివాసులు నగదు బహుమతులు, షీల్డ్ అందించారు. ఈ పోటీల్లో 6వ తరగతిలో ఇందు(నాగిళ్ల), 7వ తరగతిలో అపూర్వ (మాడ్గుల), 8వ తరగతిలో హిమబిందు(ఆమనగల్లు), 9వ తరగతిలో వైష్ణవి(తలకొండపల్లి), 10వ తరగతిలో తేజ(ఇర్విన్) ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ పాండు, ఫౌండేషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, రవీంద్రానంద్, రంగారావ్, సత్యం, నర్సింహ, యాదగిరి, సత్యనారాయణ, రామకృష్ణ, జగదీశ్వర్, జాస్మిన్, సతీష్, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి



నూతన కేలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పాలకమండలి సభ్యులు

బాలాపూర్ సహకార సంఘం చైర్మన్ పెంటారెడ్డి

బడంగ్‌పేట్: బాలాపూర్ సహకార సంఘం బలోపేతానికి పాలక మండలి సభ్యులు సహకరించాలని సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి పెంటారెడ్డి కోరారు. అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. గురువారం బండ్లగూడ ఖాల్సా బాలాపూర్‌లో చైర్మన్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే మల్టీపర్పస్ సహకార సంఘంగా బాలాపూర్ సహకార సంఘాన్ని తీర్చిద్దామని స్పష్టం చేశారు. రైతులకు రుణాలతో పాటు బ్యాంక్ అభరణాలపై రుణాలు, స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక రుణాలతో ఫిక్సడ్ డిపాజిట్లు, డ్వాక్రా గ్రూపులకు రుణాలు అందించామని తెలిపారు. చిన్నారుల భవితవ్యం కోసం బాలగణేశ్, త్రిపుల్ ఎస్ లాంటి పథకాలను తెచ్చామన్నారు. రైతులకే కాకుండా బాలాపూర్ గ్రామస్తులకు, ఖాతాదాలకు అన్ని రకాల సేవలను బ్యాంక్ ద్వారా అందిస్తున్నామని పేర్కొన్నారు. అనంతర 2024 నూతన సంవత్సర కేలెండర్, డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొలన్ తిరుపతి రెడ్డి, పాలక మండలి సభ్యులు నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, అరుణారెడ్డి, నీరుడి నర్సమ్మ, రావుల లింగం, సంపత్‌రెడ్డి, మహేందర్, ఇబ్రాం బాలయ్య, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బ్యాంక్ సీఈఓ జైహింద్, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం



కడ్తాల్: కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి



మంచాల: వేడుకలో పాల్గొన్న నాయకులు

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్: పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం కడ్తాల్, మక్తమాధారంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, కోఆప్షన్ సభ్యుడు జాహంగీర్‌బాబా, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు భాస్కర్‌రెడ్డి, హన్మానాయక్, రాంచందర్‌నాయక్, జహంగీర్‌అలీ, హీరాసింగ్, జవహర్‌లాల్, షాబుద్దీన్,యాదయ్య, బాల్‌రాజ్, సత్యం, మల్లేశ్‌గౌడ్, శ్రీను, విజయ్, భానుకిరణ్ ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యం

మంచాల: ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా ముందుకు పోతామని ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆరుట్లలో నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్, నాయకులు పాండుగౌడ్, యాదయ్య, హన్మంత్‌రెడ్డి, చంద్రయ్య, నర్సింహ, రాజు, శ్రీనివాస్‌గౌడ్, జంగయ్యగౌడ్, కుమార్, సురేష్, ఎల్లేష్, వెంకట్‌రెడ్డి, సలాం పాల్గొన్నారు.

ఆమనగల్లు మండలంలో..

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జాతీయ రహదారిపై రాజీవ్ చౌరస్తా వద్ద కాంగ్రె స్‌పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అయిల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జగన్, మాజీ అధ్యక్షుడు మండ్లి రాములు, పట్టణ అధ్యక్షుడు మానయ్య, నాయకులు పాల్గొన్నారు. మండలంలోని మేడిగడ్డతండాలో కాంగ్రెస్‌పార్టీ జెండాను జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు రవీందర్‌నాయక్ ఆవిష్కరించారు. ఎంపీపీ అనిత, నాయకులు విజయ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: కాంగ్రెస్ జెండాను ఆవిష్కరిస్తున్న రవీందర్‌నాయక్

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

ఎల్బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బీఎన్ రెడ్డినగర్ ఫేజ్3లో రూ.1.25 కోట్ల తో హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న థీమ్ పార్కు పనులను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ దాదాపు ఎకరం స్థలంలో అద్భుతమైన థీమ్‌పార్కు నిర్మించనున్నట్లు తెలిపారు. పార్కులో అద్భుతమైన బుద్ధ విగ్రహం , యోగా చేసుకోవడానికి స్థలం , ఓపెన్ జిమ్, చిల్డ్రన్ ప్లేపార్కు, వాకింగ్ ట్రాక్, గార్డెన్ నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవిందర్‌రెడ్డి, అనిల్‌చౌదరి, రాఘవేందర్‌రావు, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యా విధానంతో విద్యారంగం నిర్వీర్యం: ఎస్ఎఫ్ఐ

మన్సూరాబాద్: నూతన జాతీయ విధానాన్ని రద్దు చేసి విద్యారంగాన్ని కాపాడాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు మీసాల స్టాలిన్ డిమాండ్‌చేశారు. దేశ విద్యారంగాన్ని పరిరక్షించాలని కోరుతూ జనవరి 12 చలో పార్లమెంట్ కార్యక్రమ పోస్టర్‌ను గురువారం ఎల్బీనగర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందని, పసి వయస్సులోనే మతోన్మాద భావజాలాలను చొప్పిస్తూ విద్యను కాషాయీకరణ చేస్తుందని విమర్శించారు. నాయకులు మీసాల శివ, నిర్మల, నవీన్, వేణు తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావంతో ముక్తి



పూజల్లో పాల్గొన్న భక్తులు

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్: భక్తిభావంతో ముక్తి లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కంసాన్‌పల్లి గ్రామంలో సర్పంచ్ బసిరెడ్డి పద్మ, మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి, శివలింగ, మహాగణపతి, కుమారస్వామి, నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం దేవాలయ ఆవరణలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ, యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠాపన, బలిహరణం, శాంతి కల్యాణం వంటివి నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో పట్టణాలు, గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిఒక్కరూ భక్తితో మెలగాలని పెద్దలను గౌరవించాలన్నారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్‌రెడ్డి దంపతులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో బాల్‌రాజ్‌గౌడ్, బుజ్జిబాబు నాయక్, యాదయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డెలివరీ అనంతరం పసికందు మృతి

ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన

వనస్థలిపురం: ప్రసవం అనంతరం పసికందు మృతి చెందడంతో డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే బాబు మృతిచెందాడంటూ బంధువులు ఆందోళనకు దిగారు. ఈ సంఘటన గురువారం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన మేరకు.. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం బుగ్గతండాకు చెందిన కాట్రోజ్ సుధాకర్ భార్య సరోజ మూడవ కాన్పు నిమిత్తం బుధవారం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో చేరింది. కాగా కాన్పు కష్టం కావడంతో సిజేరియన్ చేయమని బంధువులు కోరగా పరవాలేదంటూ డాక్టర్లు నార్మల్ డెలివరీకి ప్రయత్నించారు. కాగా గురువారం సరోజకు ప్రసవం జరిగి బాబు జన్మించగా బాబుకు ఆక్సిజన్ అందడం లేదంటూ వైద్యులు బాబును నీలోఫర్ ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతిచెందాడు. దీంతో బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. అయితే బాబు మెడకు బొడ్డు పేగులు చుట్టుకోవడం వల్ల కాన్పు కష్టం అయిందని, బాబు పుట్టిన తర్వాత ఆక్సిజన్ అందక పోవడంతో అంబులెన్సులో నీలోఫర్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని డా.అనిల్‌కుమార్ తెలిపారు. కాగా బాధితులు ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

దాతల సహకారం మరువలేనిది

మొండివాగు పాఠశాల హెచ్ఎం సరిత

చేవెళ్ల: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదని మొండివాగు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత అన్నారు. చేవెళ్ల మండలంలోని మొండివాగు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రోటరీక్లబ్ ఆఫ్ చందనగర్ పాఠశాలకు పెయింటింగ్ వర్క్స్ చేయించారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో రోటరీక్లబ్ సభ్యులను సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగాస్వామ్యం కావడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోటరి క్లబ్ ప్రధాన కార్యదర్శి రంజిత్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు సుభాష్, సభ్యులు భారతి, చేవెళ్లస్వామి, ఎన్కేపల్లి పాఠశాల హెచ్ఎం మునీర్‌పాషా, పాఠశాల ఉపాధ్యాయులు డి. క్రిష్ణ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



రోటరీ క్లబ్ సభ్యులను సన్మానించిన ఉపాధ్యాయులు